

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,3 జూన్ 2025

8 పేజీలు


## మొక్కల పెంపకానికి ప్రజల సహకారంకు

# ఇదే ఆహ్వానం

- -ఉచితంగా మొక్కలు పంపిణీకి చేయాలి
- -నగరవనం కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం
- -జూన్ 5వ తేదీ జిల్లా వ్యాప్తంగా 4 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం
- -అన్ని శాఖల అధికారులు ఇందులో భాగస్వామ్యం కావాలి
- -జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మొక్కలు నాటాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంకింద అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టినట్లు, అందులో భాగంగా పెంచిన మొక్కలని నాటే కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలు లక్ష్యాలనుఅనుసరించాలని క్షేత్ర స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానికకలెక్టరేట్ సమావేశ మందిరంలో మొక్కలు నాటే కార్యక్రమం పై అధికారులకి సూచనలను చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి 14 శాఖలకు చెందిన ప్రభుత్వం

తరువాయి 2లో..

## అందిన వినతులకు తగిన

# పరిష్కారం చూపాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశం**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్ర మైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పింఛన్, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో



పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 408 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యకు తగిన పరిష్కారం చూపాలన్నారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ-ఓపెన్ అయ్యే వివిధ శాఖ అధికారు లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హెచ్చ రించారు. ప్రాముఖ్యంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి

తరువాయి 2లో..

## యోగా కార్యక్రమాలలో పాల్గొనడానికి పౌరులు యోగాంధ్రా వెబ్‌సైట్‌లో

# నమోదు చేసుకోవాలి

- జిల్లాలో ఇప్పటివరకు 5,74,304 మంది నమోదు
- గ్రామ స్థాయి యోగా పోటీలలో 42,904 మంది విజేతలు
- ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**అమలాపురం,మేజర్‌న్యూస్:** యోగా కార్యక్రమాలలో భాగస్వామ్యుల వడానికి పౌరులంతా యోగాంధ్ర వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి సోమవారం ఒక్రపకటనలో పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగానెల రోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. మే 21వ తేదీ నుంచి జూన్ 21 వరకు నెలరోజుల పాటు యోగాంధ్ర- 2025 చేపడుతున్నామన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు.అంతర్జాతీయ యోగా

తరువాయి 2లో..



## జల జీవన్ పనుల నాణ్యతపై


# నోడల్ తనిఖీలు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న జలజీవన్ పనుల నాణ్యతపై సోమవారం నోడల్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది.మండల పరిధిలోని వసంతవాడ గ్రామంలోనూ చిన వసంతవాడలో జరిగిన జల జీవన్ మిషన్ పనులు సెంట్రల్ నోడల్ ఆఫీసర్, పూర్ణచంద్రకిషన్ టెక్నికల్ ఆఫీసర్ సాంకేతిక సలహాదారులు బి.విశ్వదీప్ దాసు గ్రామంలో పర్యటించి పనులు తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు జలజీవన్ మిత్రమం ద్వారా త్రాగునీటి గురించి ఆరా తీసారు. జల జీవన్ మిషన్ పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గ్రామీణ త్రాగునీటి సరఫరా శాఖ అధికారులు, కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ వి.కృష్ణారెడ్డి, కాకినాడ జిల్లా సూపరిండెంట్ భారతి,తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ వెంకట గిరి,డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుఎస్.రవికుమార్, డి.శ్రీనివాస్, బి.శ్రీనివాస్,శ్రీనివాస్ బాబు, పద్మనాభం,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీధర్,ఎంపిడిఓ బి.కె.ఎస్ ఎస్.వెంకట రామన్, డిప్యూటి యంపిడిఓ యు.చంద్ర శేఖర్, సర్పంచ్ గాదిరాజు రామకృష్ణ రాజు, ఆర్ డబ్ల్యు.ఎస్. ఎ.ఇ. వై.శ్రీధర్ కార్యదర్శి, యం.వెంకట రెడ్డి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్య రైతు కుటుంబానికి

# సరస్వతీ కటాక్షం

**-కాలేజీకి వెళ్లకుండా జేఈఈ అడ్వాన్స్‌లో 172వ ర్యాంకు**



**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** సరస్వతీ కటాక్షం ఉంటే ఆ కుటుంబానికి అంతులేని ఆనందం.ఆకటాక్షం కోసం ఎన్నో కుటుంబాలు ఆత్రుతగా ఎదురు చూస్తూ ఉంటారు.అలాగని ధనవంతులు, విద్యావంతులకే పరిమితం కాదు.అప్పుడప్పుడు ఈ సరస్వతీ కటాక్షం సామాన్యుల తలుపు కూడా తడుతుంది. అలాంటి కుటుంబం గురించి తెలుసుకుందాం.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికిచెందిన నాగిరెడ్డి శ్రీనివాసు,నాగ అరుణ దంపతులది సామాన్య రైతు కుటుంబం.అయితే హైస్కూలు చదువులకే పరిమితమైన ఆదాపతులు తమపిల్లలను ఉన్నత విద్యను అభ్యసించాలని తపనపడ్డారు.అనుకున్నట్లే

తరువాయి 2లో..

# సామాన్య రైతు కుటుంబానికి సరస్వతీ కటాక్షం

**మొదటిపేజి తరువాయి**

వారి అబ్బాయి,అమ్మాయి సరస్వతి కటాక్షంతో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత చదువులు చదవగలుగుతున్నారు.వీరి అమ్మాయి శ్రావణి జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో 1800 ర్యాంక్ సాధించి మద్రాస్ ఐఐటీలో తనకు ఇష్టమైన సివిల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతుంది. అక్కకు పోటీగా తమ్ముడు తేజ చంద్రనారాయణ చదువుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం వెలువడిన దేశంలోనే ప్రతిష్టాత్మమైన జెఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో ఆల్ ఇండియా 172 వ ర్యాంకు సాధించాడు. ఓపెన్ కేటగిరీలో 1911వర్యాంకువచ్చింది.ప్రముఖ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదవాలని లక్ష్యంగా తేజ చెబుతున్నాడు.ఈ అక్కా తమ్ముళ్ల స్కూల్ చదువు చెముదులంక షిర్డీసాయి విద్యానికేతన్‌లో జరిగింది. ఈస్థాయిలో ర్యాంకు చాలామందికి వచ్చిఉండొచ్చు.కాని తేజా విషయంలో ఆసక్తికరమైన విషయం అందర్నీ అబ్బురపరుస్తుంది. సాధారణంగా ఇటువంటి ర్యాంకులు రావాలంటే ఇంటర్మీడియట్‌లో చేరినప్పటి నుంచి పరీక్షలు రాసే వరకూ అధ్యాపకుల పరివేక్షణలో హాస్టల్లోనే ఉండి చదువుకోవాల్సి ఉంటుంది.అయితే ఈ విద్యార్థి తిరుమలలో ఇంటర్మీడియట్‌చదివాడు.కాని హాస్టల్లో ఉండలేకపోయాడు. అలాగని చెముదులంక నుంచి తిరుమల కాలేజీకి రోజు బస్సులో వెళ్లి రావడానికి నాలుగు గంటలు సమయం వృధా అవ్వడం కూడా ససేమిరా ఇష్టపడలేదు. అందుకునే గత యేడాది సెప్టెంబర్ నుంచి కాలేజీకి వెళ్లడం మానేశాడు. కేవలం పరీక్షలకే వెళుతూ మిగిలిన రోజుల్లో ఇంట్లోనే ఉండి చదివాడు.తేజా అక్క కూడా శ్రావణి కూడా చివరి రెండు నెలలు బస్సులో వెళ్లకుండా ఇంట్లో చదివే మెరుగైన ఫలితాలు సాధించింది.దీంతో తమ్ముడు సుమారు తొమ్మిది నెలలు ముందు నుంచే కాలేజీకి వెళ్లడం మానేశాడు. కాలేజీ యాజమాన్యం ఎంత వ్యతిరేకించిన తాను మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా ఇంట్లోనే ఉంటూ కాలేజీ యాజమాన్యం ఇచ్చిన నోట్స్ తో పాటు యూట్యూబ్లో వచ్చే ప్రముఖుల సూచన సలహాలు పాటిస్తూ తన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడం విశేషంగా పేర్కోవచ్చు.జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా 246 ర్యాంకు సాధించినప్పటికీ కాలేజీ యాజమాన్యం ప్రముఖంగా ఇచ్చిన ప్రకటనలలో తేజ ఫోటో, పేరు ఎక్కడా లేదు. ఎందుకంటే కాలేజీ విధానాలకు వ్యతిరేకంగా ఇంట్లో కూర్చుని చదివాడనే ఉద్దేశంతో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో మరింత మెరుగైన ర్యాంకు సాధించడంతో సోమవారం కాలేజీ యాజమాన్యం తేజకు,కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది.

మారుమూల పల్లెటూరులో ఈ విద్యార్థి చేసిన సాహసం ఫలించడం ఎంతో ప్రశంసనీయం. బహుశా ఇలాంటి ప్రయత్నం అంతగా ఎవరు చేసి ఉండరు.ఒకవేళ చేసినా ఫలితాలు ఆశించినరీతిలోవచ్చి ఉండక పోవచ్చు. ఏదేమైనా లక్ష్మీ కటాక్షంతో ఈఅక్కా తమ్ముళ్లు అద్భుతమైన ఫలితాలు సాధించి ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేసుకున్న తీరు నేటి తరం విద్యార్థిలోకానికి ఆదర్శంగానే పేర్కోవచ్చు.

# మొక్కల పెంపకానికి ప్రజల సహకారంకు ఇదే ఆహ్వానం

**మొదటిపేజి తరువాయి**

మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు.అందుకు అనుగుణంగా షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని,జూన్ 5వ తేదీ గురువారం నూరుశాతం మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు పెంచే విధంగా గత ఆరు నెలలుగా లక్ష్యాలను సాధించడం, మొక్కలు సిద్ధం చేశారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంరాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరుగుతోందని, అందులో భాగంగాతూర్పుగోదావరిజిల్లాకునాలుగు లక్షలమొక్కలు నాటి,పెంచే లక్ష్యాలను సాధించాలన్నారు. రానున్న రెండు రోజులలో క్షేత్ర స్థాయిలో చక్కటి కార్యాచరణ సిద్ధంచుసుకొని, నివేదిక అందచేయాలని ఆదేశించారు. ప్రజలలో పర్యావరణ అవగాహన పెంచడం, హరితవాతావరణాన్ని రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. నీటి వనరుల లభ్యత అనుగుణంగా ఆయా ప్రాంతాలకి అనుకూలంగా ఉండే మొక్కలు నాటడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. రోడ్డు కు ఇరువైపులా, ప్రభుత్వ ఖాళీస్థలాలు, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాలలో , నైపుణ్యాభివృద్ధి, ఏపీఐఐసి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలునాటే కార్యక్రమం సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

**-అకిరా మియావాకి పద్ధతిపై దృష్టి సారించాలి**

**- కలెక్టర్ పి.ప్రశాంతి**

"అకిరా మియామీ" దట్టమైన చిట్టడవి పద్ధతి ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ స్థలంలో చిన్న స్థలంలో ఎక్కువ మొక్కలను నాటి, తక్కువ కాలంలో సాంద్రమైన అడవులను సృష్టించవచ్చు అని పేర్కొన్నారు. అందు కోసం జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అనువైన ప్రదేశం గుర్తించడం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మార్కులను ఏపి ఈఏపిసెట్-2025 వెబ్‌సైట్‌లోని డిక్లరేషన్ ఫారం ద్వారా పరిశీలించుకోండి

**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్&ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ప్రవేశపరీక్షకు సంబంధించి ర్యాంకుల కేటాయింపునకు ఇంటర్మీడియట్ గ్రూప్ మార్కుల నుండి 25% వెయిటేజీ ఉన్నందున పరీక్షకు హాజరైన విద్యార్థులు తమ ఇంటర్మీడియట్ గ్రూప్ మార్కులను ఏపి ఈఏపిసెట్-2025 వెబ్‌సైట్‌లోని డిక్లరేషన్ ఫారం ద్వారా పరిశీలించుకోవాల్సిందిగా ఏపి ఈఏపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు.ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి 25% వెయిటేజీ మార్కులను ఇంటర్మీడియట్ గ్రూప్ మార్కుల ఆధారంగా తీసుకుంటున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఇంటర్మీడియట్ రెగ్యులర్ విద్యార్థుల గ్రూప్ మార్కులను ఈఏపిసెట్ వెబ్‌సైట్‌లో పొందుపర్చడం జరిగిందని, ఏపి మరియు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డులు కాకుండా అందుబాటులో లేని ఐసిఎస్ఈ, సిబిఎస్ఈ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, ఆర్‌జియుకేటి, డిప్లమో మరియు ఇతర బోర్డులకు చెందిన విద్యార్థుల 10+2 గ్రూప్ మార్కులనుఏపి ఈఏపిసెట్-2025 వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in ద్వారా డిక్లరేషన్ ఫారంలో అప్‌లోడ్ చేయవలసి ఉంటుందని, తద్వారా వారికి ర్యాంకులు కేటాయించడం జరుగుతుందని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. డిక్లరేషన్ ఫారంలో అందుబాటులో ఉన్న ఇంటర్మీడియట్ రెగ్యులర్ మరియు ఇతర బోర్డుల విద్యార్థులకు సంబంధించిన గ్రూప్ మార్కులలో ఎటువంటి తప్పిదాలు ఉన్నా త్వరితగతిన 0884-2359599,0884-2342499 ఫోన్‌నెంబర్లద్వారాగాని, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించి ఇంటర్మీడియట్ మార్కులను మెయిల్ ద్వారా అందజేయాలని కన్వీనర్ సూచించారు. అలాగే 10+2 గ్రూప్ మార్కులను డిక్లరేషన్ ఫారం ద్వారా అప్‌లోడ్ చేయని వారు, గ్రూప్ మార్కులలో తప్పిదాలు ఉన్న విద్యార్థులకు ఈనెల 5వ తేదీ సాయంత్రం 5గంటలలోపు సవరించుకునేందుకు అవకాశం కల్పించినట్లు కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు.

## మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు

**కాకినాడ, మేజర్‌న్యూస్** : జూన్ 26న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జూన్ 1 నుంచి 26 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలను సూచిస్తూ రూపొందించిన పోస్టర్స్ ను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, విభిన్న ప్రతిభవంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వీవీవీఎస్ లక్ష్మణరావు, ఈగల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నషాముక్త భారత్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 26న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జూన్ 1 నుంచి 26 వరకు చేపట్టే కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు వాడకం నియంత్రించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం భాగస్వామ్యంతో జిల్లాలో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

## అందిన వినతులకు తగిన పరిష్కారం చూపాలి

**మొదటిపేజి తరువాయి**

హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ వినతులను మీకోసం. ఏపీ.జీవోవి. ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులుకలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం కృష్ణ జిల్లా కానూరుకు చెందిన ములకపల్లి శేషసాయి వారి కుటుంబ సభ్యులు రూ.50,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు.డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆరోగ్యకర సమాజం కోసం పాటుపడాలి

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యకర సమాజం కోసం పాటుపడాలని ఆత్రేయపురం పిహెచ్సి వైద్యాధికారులు హైమ శ్రీ, పి.సౌమ్య లు అన్నారు. సోమవారం ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరో వస్తారు ఎవరో చేస్తారు అనుకోకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరిచేరవన్నారు. వేసవి దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## యోగా కార్యక్రమాలలో పాల్గొనడానికి పౌరులు యోగాంధ్రా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

దినోత్సవం సందర్భంగా యోగాను మరింతవిస్తృతంగాప్రజల్లోకి తీసుకువెళ్లేం దుకు యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7,25,103 మంది పౌరుల రిజిస్ట్రేషన్ లక్ష్యంగా నిర్దేశించుకోగా సోమవారం సాయంత్రం నాటికి 5,74,304 మంది యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. జిల్లాలో 4635 మంది ట్రైనర్ల రిజిస్ట్రేషన్ లక్ష్యంగా నిర్దేశించుకోగా 4833 మంది ట్రైనర్లు రిజిస్టర్ అయ్యారన్నారు. సంబంధిత ట్రైనర్లకు మాస్టర్ ట్రైనర్లు ప్రోటోకాల్ యోగా పై శిక్షణ ఇస్తారన్నారు. గ్రామస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్లు తిరిగి పౌరులకు యోగా పై శిక్షణ ఇస్తారన్నారు. యోగాపై అవగాహన పెంపొందించేందుకు గ్రామస్థాయిలో వివిధ కేటగిరీలలో యోగా పోటీలు నిర్వహించామన్నారు. సూర్య నమస్కారం, ప్రాణాయామం, మెడిటేషన్,యోగాసనాలు,యోగా పాటలు, యోగా క్విజ్, యోగా పెయింటింగ్, ఎస్సే రైటింగ్స్ వంటివాటిపై గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో జిల్లాలో 53,539 మంది పాల్గొనగా 42,904 మంది విజేతలుగా నిలిచారన్నారు. వీరందరూ మంగళవారం నుంచి జరగనున్న మండల స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఆరోగ్యకరమైన, ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకునేందుకు యోగా ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. యోగాంధ్ర- 2025 రిజిస్ట్రేషన్ కోసం https://yogandhra.ap.gov.in/#/home/yoga-registration వెబ్‌సైట్‌ను సందర్శించాలి. వెబ్‌సైట్‌లో పేరు, మొబైల్ నంబర్, ఆధార్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వంటి అడిగిన వివరాలు అందజేయాలి. అనంతరం అడ్రస్ సెలక్ట్ చేసుకోవాలి. ఇందుకోసం డ్రాప్ డౌన్ నుంచి జిల్లా, రూరల్ /అర్బన్, మండలం/ మున్సిపాలిటీ, గ్రామ సెక్రటేరియట్/వార్డు సెక్రటేరియట్ వంటివి ఎంచుకోవాలి. ఇంటి నెంబర్‌ను ఎంటర్ చేయాలి. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఎక్కడ యోగా ఈవెంట్‌లో పాల్గొంటారనేది కూడా ఎంచుకోవాలి. ఆ తర్వాత మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

# యోగ, ధ్యాన ప్రక్రియలను నిత్యజీవన సరళిగా అనుసరించాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్** : శారీరక, మానసిక ఆరోగ్యం వెల్లివిరిసే సమాజ సాధనకు యోగ, ధ్యాన ప్రక్రియలను ప్రతి ఒక్కరూ నిత్య జీవన సరళిగా అనుసరించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర విభాగం చైర్మన్ యార్లగడ్డ ధశరధ రామారావు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉద్యమస్థాయిలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సమాచార పౌర సంబంధశాఖ, రెడ్ క్రాస్ సొసైటీ , ఆయుష్ జిల్లా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రాజాటాంక్ ఆవరణలోని రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో గత వారం రోజులుగా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న యోగా శిక్షణా తరగతలు సోమవారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర విభాగం చైర్మన్ వై.డి.రామారావు ముఖ్య అతిధిగాను, ఆయుష్ జిల్లా విభాగం వైద్యాధికారి డా.ఎం.ఎస్.ఆలీ, జిల్లా సమాచార పౌరసంబంధ శాఖ డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున విశిష్ట అతిధులుగా హాజరై యోగా శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులను అభినందించారు.ఈసందర్భంగా ముఖ్య అతిధి వై.డి.రామారావు మాట్లాడుతూ శారీరక,మానసికఆరోగ్యాన్ని ఉద్దీపన చేసి మనిషి పరిపూర్ణ వికాసానికి యోగా,ధ్యాన ప్రక్రియలు దోహదం చేస్తాయన్నారు. కాకినాడలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రాజాటాంక్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగా కేంద్రం నిర్వహిస్తున్నామని, ఈ కేంద్రంలో ఎంతో మందిని యోగా మాస్టర్ ట్రైనీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వారం రోజులపాటు రెడ్ క్రాస్ యోగ కేంద్రంలో శిక్షణ పొందిన జర్నలిస్టులను అభినందిస్తూ, సమయానికి తిండి, నిద్ర లేకుండా, నిత్యం వత్తిడితో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు యోగ, ధ్యాన ప్రక్రియలను నిత్యం కొనసాగించాలని కోరారు. జర్నలిస్టుల కొరకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించేందుకు రెడ్ క్రాస్ విభాగం ఎల్లపుడూ సిద్దంగా ఉందన్నారు. అలాగే యోగ అందించే ప్రయోజనాల గురించి జర్నలిస్టులు ప్రజలలో అవగాహన పెంపొందించి ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఆయూష్ జిల్లా విభాగ వైద్యాధికారి డా.ఎం.ఎస్.ఆలీ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామ స్థాయి నుండి యోగ శిక్షణా కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా వారం రోజుల పాటు జర్నలిస్టులకు కూడా శిక్షణ పొందడం ముదాహమన్నారు. జర్నలిస్టులు నిత్యం యోగ, ధ్యాన ప్రక్రియలను ఆచరించి మనస్సు, శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవాలని ఆయన కోరారు. సమాచారశాఖ డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జర్నలిస్టుల కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను వారంరోజుల పాటు విజయవంతంగా నిర్వహించామని, ఉత్సాహంగా పాల్గొన్న జర్నలిస్టులందరికీ తెలియజేశారు. అలాగే శిక్షణా కార్యక్రమాల నిర్వహించేందుకు అన్ని విధాల సహకారం అందించినందుకు జిల్లా రెడ్ క్రాస్, ఆయుష్ విభాగాలకు, శిక్షణా తరగతులు నిర్వహించిన యోగా గురువు రమా పల్లవి కి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టల కొరకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించినందుకు జిల్లా కలెక్టరు, సమాచార శాఖ అధికారులకు, అందుకు వసతులు కల్పించిన రెడ్ క్రాస్, ఆయుష్ విభాగాలకు జర్నలిస్ట్ లు ధన్యవాదాలు తెలియజేశారు. యోగా శిక్షణ పొందిన జర్నలిస్టులకు రెడ్ క్రాస్ ద్వారా యోగా మేట్‌లను సంస్థ రాష్ట్ర చైర్మన్ వై.డి.రామారావు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారి సి.బాబూరావు, జర్నలిస్ట్ ప్రతినిధులు ఆర్.రాజేష్, ఎస్.శివన్నారాయణ రెడ్డి, ఎ.సూర్యనారాయణ, కె.శ్రీనివాస్, పి.శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి తొలిగరగలు- పాల్గొన్న భక్తులు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాఢమాసం జాతరమహోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో తొలి గరగలు కార్యక్రమం తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, పుర పెద్దలు, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి,శంకరశాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ,గౌరి,వరహాలు,లోవ,శివ తదితరులు పాల్గొన్నారు.

## షట్టర్ రిపేర్లు పూడికతీత పనులను 10 రోజుల్లో పూర్తి చేయాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్** : గోదావరి డెల్టాలో కాలువలు మూసివేత సమయంలో చేపట్టిన షట్టర్ రిపేర్లు పూడికతీత పనులను 10 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జల వనరులు, డ్రైనేజీ విభాగపు ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జల వనరులు, డ్రైనేజీ విభాగపు ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి మరమ్మత్తు పనులు, గుర్రపు డెక్క పూడికతీత పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాలవారీగా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి కాలువలలో చిట్టచివరి ఆయకట్టు వరకు సాగు నీరు సవ్యంగా పారేలా చర్యలు గైకొనాలని అదే విధంగా డ్రైనేజీలలో మురుగునీరు దిగువకు పారేలా చర్యలు గైకొంటూ పంటలకు ఎటువంటి ముంపు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. 5 లక్షలు అంచనా వ్యయంతో చేపట్టే మేజర్ పనులను నీటి వినియోగదారుల సంఘాల ప్రాజెక్ట్ కమిటీలకు చిన్న పనులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు నామినేషన్ పద్ధతిన కేటాయించాలన్నారు. గోదావరి సెంట్రల్ డెల్టా పరిధిలోని అమలాపురం నియోజకవర్గంలో జల వనరుల శాఖకు సంబంధించి 34 పనులు, కొత్తపేట నియోజకవర్గంలో29 పనులు, ముమ్మిడివరం నియోజకవర్గంలో 24 పనులు, పి.గన్నవరం నియోజకవర్గంలో 27 పనులు, రాజోలు నియోజకవర్గం లో 31 పనులు వెరసి ఐదు నియోజకవర్గాలలో 145 పనులు రూ 168.76 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు. డ్రైనేజీ డివిజన్ కు సంబంధించి అమలాపురం నియోజకవర్గంలో 45, కొత్తపేట నియోజకవర్గంలో 20, పి.గన్నవరం నియోజకవర్గంలో 25, రాజోలు నియోజకవర్గంలో 25, రాజోలు నియోజకవర్గంలో 23, ముమ్మడివరం నియోజకవర్గంలో 30, రామచంద్రపురం నియోజకవర్గంలో 27, మండపేట నియోజకవర్గంలో 25, వెరసి 195 పనులుకు గాను రూ.812.88 లక్షలతో చేపట్టినట్టు తెలిపారు. గుర్రపు డెక్క పూడికతీత పనులను మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. షట్టర్ మరమ్మత్తులు పనులు ఉద్యమ రూపంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు రానున్న ఖరీఫ్ సీజన్లో ఎటువంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మురుగునీరు వల్ల పంటలు ముంపుకు కాకుండా అన్ని చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ కార్యనిర్వహక ఇంజనీర్ బి.శ్రీనివాస రావు, డ్రైనేజీ డివిజన్ కార్యనిర్వహక ఇంజనీర్ ఎం.వి.వి.కిషోర్, డివిజనల్ సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిసి, పి& డిటి చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు - ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్** : పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.పి.సరిత ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి, పి& డిటి) పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ తెలుపుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితర సంబంధిత వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.సరిత తెలుపుతూ పెద్దాపురం డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 40 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు, సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చ్ నెలలో రెండు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, 13 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతీ గ్రామస్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కందుల వెంకటాచలం, వైద్యులు డా.ఎల్.అనూషరాయ్, డా.పి.సత్యవంశీ, డా.జయేష్, డా.రాజేష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి మండపంలో జన్మ నక్షత్రం మఖ నక్షత్రం సందర్భంగా పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూదిలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి, అనంతరం స్వర్ణ, రజతాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారి పారాయణం చేసిన మహిళా భక్తులకు, ఇతర భక్తులకు దేవస్థాన ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

**Kakinada Municipal Corporation**

**'e' Procurement Notification**

**Roc. No. 3695/2025/E2, Dt : 31-05-2025**

Tenders invited through ap e procurement platform for 03 works with an estimated amount value of **Rs.18,00,358/-** from the eligible contractors in the following manner.

**Three Works for an amount of Rs.18,00,358/-**

Last date and time for downloading bid documents : 06.06.2025 upto 10:00 AM

Last date and time for submission of bids : 06.06.2025 upto 10:30 AM

**Tender inviting Authority :**

**Commissioner, Municipal Corporation, Kakinada.**

Mail : kkd_mplcorp@yahoo.com

Call Centre Phone : 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in

Yours faithfully,

Sd/- **Bhawna, I.A.S.,**

**Commissioner,**

**Municipal Corporation, Kakinada**


# సూపర్ సిక్స్ పథకాలపై మాట్లాడే అర్హత వైసిపికి లేదు



**-మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు**

**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అద్యక్షతన జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అయిదు సంవత్సారల కాలంలో పీల్చి పిప్పిచేసి 20 సంవత్సారాలు వెనక్కి తీసుకెళ్ళి రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించిన వైసిపి పార్టీ ప్రభుత్వం నాయకులు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు శ్రీరంగ నీతులు చెప్పటం హాస్యాస్పదం అని అన్నారు. వారు మాట్లాడుతు కూనవరం మండలం లో నాయకులు సూపర్ సిక్సురించి మాట్లాడు అందులో ఏపథకం అమలలో లేదు చెప్పాలన్నారు ఇది వారి ముర్కత్వానికి నిదర్శనం అన్నారు ఇప్పటికీ పెన్షన్ నాలుగువేలు డిఎస్‌సి, తల్లికి వందనం పై ఫ్రీ బస్‌పై ప్రభుత్వం పూర్తి క్లారిటీ ఇచ్చిందని అది అమలు అయిన తరువాత వీరికి పుట్టగతులుండవు అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారు అన్నారు. మీరు పాలనలోకి వచ్చాక ఎన్ని నెలలకు మీ నవరత్నాలు ఎన్ని నెలల తర్వాత ఇచ్చారు గుర్తు తెచ్చుకోండి అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పే మీ నాయకుడు. మీ పాలనలో సుపరిపాలన చేతకాక అమరావతి ,పోలవరం, రోడ్లు పేదలకు ఇల్లు లాంటి అభివృద్ధి కార్యాక్రమలను గాలి వదిలేసి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్క లాట ఆడిన విషయం అందరికీ తెలుసు అన్నారు గతంలో అధికార మదంతో పెద్ద చిన్న తేడా లేకుండా నోటికి వచ్చినట్టు మహిళలను దుర్భాషలాడి నాడినవారు ఈరోజు అనుభవిస్తున్నారని. దీనికి వారేదో స్వతంత్ర సమర యోధులును చేసిజైలుకు వెలుతున్నట్లు కేసులపెడుతున్నట్టు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇకనైన పద్దతి మార్చుకోవలనీ మొన్న ప్రజలు కొట్టినా దెబ్బకు 11సీట్లకే పరిమితమైన మీరు ఇకనైనా మీ వక్ర బుద్ధుని మార్చుకోవాలన్నారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ప్రేమ్ చందు , బూత్ ఇంచార్జ్ హెచ్ రాము, ఎడ్లరాంబాబు,నాచుపల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు, బండారు శివయ్య, కారంరత్తయ్య,సీతారాములు, సర్వేశ్వరరావు, ఎడ్ల వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# 2.33 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో జూన్ 5న జిల్లాలో 2.33 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పరిశ్రమలు, వివిధ స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల వద్ద 2.33 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సంసిద్ధులుగా ఉండాలని కలెక్టర్ సూచించారు.నాటిన ప్రతి మొక్కను కాపాడే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్..అధికారులతో కలిసి ఆవిష్కరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా అటవీ శాఖ అధికారి డి.రవీంద్రనాథ్ రెడ్డి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, డిఆర్వో జె.వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి




**ఆలమూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇస్తామని,అదే విధంగా రూ.4 లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం దాటినా ఇంతవరకు ఈ హామీ నెరవేర్చలేదన్నారు. మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించగా వందలాది కుటుంబాలు ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నట్లు తేలిందన్నారు. ఇళ్ల కోసం దరఖాస్తు ఇచ్చిన వారి జాబితా తాము అధికారులకు అందజేస్తామన్నారు. పేదలకు సొంత స్థలం, ఇల్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ నిత్యం తిరుగుతున్నప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.అందుకే సీపీఐ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఎన్నికల హామీ నెరవేర్చాలన్నారు. అలాగే ఇంటి నిర్మాణంలో రూ.5 లక్షలతో పాటుగా ఉచిత ఇసుకను అందించాలన్నారు. లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌లో తహసీల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ రాజుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వి.శ్యామ్, జి.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆలమూరుకు చెందిన యువకుని ప్రతిభ



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆలమూరుకు చెందిన నెక్కంటి భాస్కర రావు (ఊటాడ అబ్బు) మనవడు నెక్కంటి సాకేత్ ప్రతిభ చూపాడు. ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 1393 ర్యాంకు సాధించాడు. ఢిల్లీ ఐఐటీలో ఇంజనీరింగ్ ఫిజిక్స్‌లో ర్యాంకు సాధించడమే తన లక్ష్యంగా సాకేత్ తెలిపాడు. సాకేత్‌ను పలువురు అభినందించారు.

## కోనేరులో జారిపడి తండ్రికొడుకులు మృతి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** తాళ్లూరు గ్రామంలోని జియన్న స్వామి ఆలయం వద్ద కోనేరులో ప్రమాదవశాత్తు కాలుజారి తండ్రి కొడుకులు మృతి చెందిన ఘటనతో మండలంలో విషాదం నెలకొంది. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన సాగి నల్లబాబు, సాయి సంజయ్ శ్రీరామ్ అనే వీరిద్దరూ తండ్రి కొడుకులు మైలు మాపుకునేందుకు కోనేరు స్నానం ఆచరిస్తుండగా తండ్రి నల్లబాబు కాలుజారి కోనేరులో మునిగిపోతుండగా తండ్రిని కాపాడేందుకు కొడుకు ప్రయత్నించగా ఇద్దరు కోనేరులో మునిగి చనిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం నగర పంచాయతీలో పారిశుధ్యం పడకేసిందని ప్రజల గగ్గోలు పెడుతున్నారు. 20 వార్డులు ఉన్న నగర పంచాయతీలో మురికి నీరు పోయేందుకు మురికి కాలవల నిర్మాణం జరగలేదు.

ప్రతి వార్డులోనూ మురుగు కాల్వలు, మెయింటినెన్స్ లేకపోవడంతో కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ప్రవహించలేని దుర్భర పరిస్థితుల్లో తయారయ్యాయి.

ఇది ప్రజలకు ఆరోగ్యాన్నీ కి కారణమైన ఈగలు, దోమలు పలు రకాల క్రిమి కీటకాలు పుట్టుకకు ఆవాసాలుగా మారాయి. 20 వార్డులో ఎక్కడ చూసినా మురికి కాలువలు ఇలాగే దర్శనమిస్తున్నాయి.వర్షం వస్తే చాలు మురికి నీరు రోడ్లపైనే దర్శనం ఇస్తుంది. ముఖ్యంగా అణగారిన వర్గాలు నివాసం ఉంటున్న, మందుల కాలనీ నీ మురుగునీరు కమ్మేసింది. ఇది మిగతా వార్డులకు దిగులు ఉండడంతో పైవార్డుల్లో మురుగునీరు అంతా మందుల కాలనీలోకి వచ్చి చేరుతుంది. దీంతో భరించలేని దుర్భరమైన వాసనతో ఆ కాలనీ కంపు కొడుతుంది.కనీసం ఇటువైపు కన్నెత్తి చూసిన ప్రజా ప్రతినిధులు కంపు భరించలేక రావడం లేదు. నాగరిక సమాజంలో ఉంటున్న, పాలకులకు అట్ట అడిగిన వర్గాల ప్రాంతాలపై చిన్నచూపు తగదని ఆరోపిస్తున్నారు.చైతన్య నగర్, దిబ్బలపాలెం,మందులు కాలనీ, లింగవరం కాలనీ,వెంగళరావు కాలనీ ఇలా అన్ని ప్రాంతాలలో పారిశుధ్యం పడకేసింది.

# నిడదవోలు పురపాలక సంఘం
# వైస్-చైర్ పర్సన్‌గా షేక్ వజీరుద్దీన్ ఎన్నిక ఏకగ్రీవం




నిడదవోలు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘము, ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారి నోటిఫికేషన్ సంఖ్య 88 / రాజుజ-ఖీ2/2005 తేది.26.05.2025 మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి వారి ఆదేశములు ఫారం-1, తేది.27.05. 2025 నందలి ఉత్తర్వులు మేరకు వైస్ ఛైర్మన్ ఎన్నికల ప్రక్రియ ను సోమవారం నిర్వహించడం జరిగిందనీ ప్రిసైడింగ్ అధికారి నిడదవోలు పురపాలక సంఘం, ఏపీ ఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. దుర్గేష్ ఒక ప్రకటనలో తెలియచేశారు. జూన్ 2వ తేదీ సోమవారం గం.11.00 లకు ప్రత్యేక సమావేశమును నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలోని మున్సిపల్ కౌన్సిల్-హాలు నందు నిర్వహించుటకు 28 వార్డు సభ్యులకు మరియు ఎక్స్ అఫిపియో సభ్యులకు ఫారం - 11 నందు నోటీసు జారీ చేయడమైనదన్నారు.

నిడదవోలు పురపాలక సంఘం నందు (28) మంది వార్డు సభ్యులు మరియు (1)ఎక్స్ అఫిషియో సభ్యులు వెరసి మొత్తము 29 మంది సభ్యులుగాను సోమవారం 15 మంది సభ్యులు హాజరు అయినారు. ఎన్నికల నిర్వహణ కోసం కోరము సరిపోయినందున ఎన్నికల నియమ నియమావళిని అనుసరించి వైస్-చైర్ పర్సన్ నిడదవోలు పురపాలక సంఘం పదవికి నిర్ణయించిన సమయములో ఎన్నిక నిర్వహించడమైనదన్నారు. సమావేశమునకు (14) మంది వార్డు సభ్యులు గైర్హాజరు అయినారు. ఈ సందర్భంగా విప్ జారీ చేయుటకు గాను ఏ పార్టీ వారును వారి విప్ ను ఎన్నిక జరుగు ముందు రోజు అనగా ది.01.06.2025 వ తేది ఉదయం గం.11.00 లలోపు సమర్పించి లేదన్నారు. వైస్-చైర్ పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని వైస్ చైర్ పర్సన్ గారి పేరును ప్రతిపాదించవలసినదిగా హాజరైన కౌన్సిల్ సభ్యులను కోరడమైనదనియు, 22వ వార్డు మెంబరు అయిన షేక్ వజీరుద్దీన్ గారి పేరును వైస్ చైర్ పర్సన్ అభ్యర్ధిగా 4వ వార్డు సభ్యురాలు శ్రీమతి గంగుల వెంకట లక్ష్మి ప్రతిపాదించగా, 23 వ వార్డు సభ్యురాలు శ్రీమతి మద్దిపాటి బలపరచినారనీ తెలిపారు. సమావేశంలో తదుపరి ప్రిసైడింగ్ ఆఫీసర్ హోదాలో ఇతర ప్రతిపాదనలు కోరగా ఎటువంటప్రతిపాదనలు వచ్చియుండలేద న్నారు.అందుపై వైస్-చైర్ పర్సన్‌గా ఈ సందర్భంగా ఒక్క పేరు మాత్రమే ప్రతిపాదించినందున 22వ వార్డు కు చెందిన షేక్ వజీరుద్దీన్ వారిని నిడదవోలు పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నుకోవడమైనదని అడపా దుర్గేష్, ప్రిసైడింగ్ ఆఫీసర్ అడపా దుర్గేష్ తెలియజేసినారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 7 అర్జీలు



పెద్దాపురం,మేజర్‌న్యూస్:సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కాలువ ఆర్&ఆర్ కోసం 3, స్కూల్ ఎడ్యుకేషన్ ఫ్రీ సీటు కోసం1,ఇరిగేషన్‌కు సంబంధించి చెరువు అనుమతులు లేకుండా త్రవ్వుతున్నారని దానిపై చర్యల నిమిత్తం 1, రెవెన్యూకు సంబంధించి 2 అర్జీలు వచ్చాయని తెలిపారు.అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలనిసంబంధిత అధికారులనుఆర్డీఓ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ వాణి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనపై గోడ పత్రికను ఆవిష్కరణ



అమలాపురం,మేజర్‌న్యూస్ : క్షయవ్యాధి నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నందు టీబీ ముక్త భారత్ అభియాన్ క్రింద జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ జాతీయ క్షయవ్యాధి నిర్మూలన ద్వారా క్షయ వ్యాధి స్క్రీనింగ్ మధుమేహ వ్యాధిగ్రస్తులు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు, ధూమపానం చేసేవారు, మద్యపానం చేసేవారు, హెచ్ఐవి ఉన్నవారు గత టీబి రోగులు వారి సన్నిహిత పరిచయస్తులతో సహా టిబి దుర్బల జనాభాకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గడువు నాటికి భారతదేశం నుండి టీబీని పూర్తిగా అంతం చేయడం ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. టీబీ నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చడం ద్వారా ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. ఇందులో స్థానికులు స్వయం సహాయక బృందాలు, ఆరోగ్య కమిటీలు ఎన్జీవోల సహకారం కోరాలన్నారు. టీబీ చికిత్స పొందుతున్న రోగులకు పోషకాహార, అదనపు రోగ నిర్ధారణ, వృత్తిపరమైన మద్దతు అందిస్తూ. టీబీ గురించి ప్రజల్లో అవగాహన పెంచి వ్యాధి పట్ల ఉన్న అపోహలు, వివక్షను తగ్గించడంతో పాటు సోషల్ మీడియా ప్రచారాలు, ర్యాలీలు, రోడ్ షోలు, క్విజ్ పోటీలు, ప్రచార సామగ్రి ప్రదర్శనతో సహా వ్యాధి కార్యకలాపాలగురించి అవగాహన కల్పించాలన్నారు. ఆశాలు ఏఎన్ఎంలు, వైద్యాధికారుల బృందాల ద్వారా అనుమానిత వ్యక్తులను సమీకరించి నిక్షయ్ నమోదు స్క్రీనింగ్ చేస్తూ పాజిటివ్ కేసులకు క్షయ వ్యాధి చికిత్స అందించాలన్నారు. టీబీ ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం, రోగ నిర్ధారణ అయితే ఉచిత మందులతోపాటు పోషణ భత్యం అందించడం, వ్యక్తిగత దాతలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్లు వంటివారు టీబీ రోగులను దత్తత తీసుకొని వారికి పోషకాహార, చికిత్స, వృత్తిపరమైన సహాయాన్ని అందించాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన పిలుపుమేరకు ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని క్షయవ్యాధి నిర్మూలనకు దోహదపడాలని సూచించారు. కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ, టీబీ నిర్మూలనతో ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, అదనపు డిఎం అండ్ హెచ్ఓ సిహెచ్.వి.భరత లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యా పరిష్కరించాల్సిందే: కమిషనర్ కేతన్ గార్గ్

## -పీజీఆర్ఎస్ ద్వారా 25 అర్జీలు స్వీకరణ



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించే ప్రతి సమస్యా పరిష్కరించాల్సిందేనని కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 25 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 10, రెవెన్యూకి సంబంధించి 2, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 4, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 7, వార్డు సచివాలయాలకు సంబంధించి 2 ఉన్నాయి. అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా అధికార యంత్రాంగానికి కమిషనర్ సూచించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. మానవీయ కోణంలో సమస్యలను చూడాలని.. వాటి పరిష్కారంలో క్వాలిటేటివ్ డిస్పోజల్ చాలా ముఖ్యమని తెలిపారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా ప్రతిఒక్క సమస్యను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఎంహెచ్ఓ వినూత్న, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణ మండలం లో గల రేషన్ డిపోలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి సూచనల మేరకు రేషన్ డిపోల వద్ద ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు నిరంతరం రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా కార్డుదారులకు బియ్యం పంచదార అందజేస్తున్నారు. దీనిలో భాగంగా షాపు నెం.7 వద్ద రేషన్ కార్డుదారులు రేషన్ సరుకులను తీసుకోవడం జరిగింది.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు ఏలేశ్వరం టౌన్ లో వెన్నుపోటు దినం పోస్టర్ ను ఏలేశ్వరం టౌన్ వైసీపీ శ్రేణులు ఆవిష్కరించారు. జూన్ 4వ తేదీన నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. టౌన్ నుండి భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి నాయుకులు, కార్యకర్తలు అభిమానులు, తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమం ఏలేశ్వరం టౌన్ వైస్సార్సీపీ ప్రెసిడెంట్ శిడగం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులో అద్భుత మధ్వ గ్రంథాల




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తెలుగు భాషలో అద్భుతంగా మాధ్వ గృహస్తులకు అవసరమైన పుస్తకాలను తిరుపతికి చెందిన టీజీ మధుసూదన రావు ముద్రించడమే కాక ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ సువర్ణ హస్తములచే ఆవిష్కరించబడడం అందరి అదృష్టంగా జే.రాఘవేంద్ర ప్రభు (గుంటూరు) తెలిపారు. స్తోత్రమాలిక పుస్తకాన్ని వేద పురోహితులు యాతగిరి మద్వేష్‌కు అందించి ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞ కార్యక్రమానికి మరింతగా సహకారాన్ని మధుసూదన్ రావుకు అందజేయాల్సిందిగా రాఘవేంద్ర ప్రభు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే శ్రీహరివాయి స్తుతి, సుందరాకాండ పుస్తకాలను ప్రచురించి అందించారని విశేషమైన స్పందన వచ్చిందన్నారు. అదేవిధంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము,శ్రీలక్ష్మీ శోభన మరియు మధ్వ నామ పుస్తకములను మల్టీ కలర్‌లో శ్లోకాలకు సందర్భోచితంగా చిత్రాలతో కూడినవి ప్రచురించారని రాఘవేంద్ర ప్రభు వివరించారు. ద్వాదశ స్తోత్రము, దశావతార స్తోత్రము, స్తోత్ర మాలిక వంటి అద్భుతమైన పుస్తకాలను కూడా ప్రచురించడం జరిగిందని, మిత్రులు దాతల సహకారంతో టీజీ మధుసూదన్ రావు ఈ జ్ఞాన యజ్ఞ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారని ఆయన తెలిపారు. ఎవరూ చేయని సహసోపేతమైన పుస్తక ప్రచురణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తూ రానున్న తరానికి సులభంగా అర్థమయ్యే రీతిలో చిత్రాలతో కూడిన పుస్తకాలను ప్రచురించడం ద్వారా ఎంతో ఆధ్యాత్మిక సేవను మధుసూదన్ రావు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ఎనిమిది ప్రాజెక్టులు లక్షల రూపాయల వ్యయంతో మల్టీ కలర్ పుస్తకాలను మదుసుధనరావు విడుదల చేశారని ఆయన వివరించారు. ఇంగ్లీష్ భాషలో కూడా పుస్తకాలు తీసుకు రావడం జరిగిందని, కలియుగ వైకుంఠ స్వామి అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి మహిమలను మల్టీ కలర్ చిత్రాలతో రూపొందించారని అదే విధంగా మధ్వ గృహస్తులు అత్యంత పవిత్రంగా భావించే సుమధ్వ విజయ పుస్తకాలను కూడా మధుసూదన్ రావు ప్రచురించారని అత్యంత ఖరీదైనప్పటికీ ఆధ్యాత్మిక చింతనాపరుల కోసం భారీ రాయితీతో పుస్తకాలను అందిస్తున్నారని రాఘవేంద్ర ప్రభుతెలిపారు. త్వరలో టీజీ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో భగవద్గీత మరియు స్తోత్ర సంగ్రహ పుస్తకాలను ప్రచురిస్తున్నారని వీటికి దాతలు నుండి ఆర్థిక సహకారాన్ని కోరుతున్నారని ఆయన తెలిపారు.దాతలు అందించే ఆర్థిక వివరాలతోపాటు వారి పేర్లను కూడా ఆ పుస్తకాలలో ముద్రించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9959673149 లో సంప్రదించవచ్చని రాఘవేంద్ర ప్రభు విజ్ఞప్తి చేశారు. ఇంతటి భారీ జ్ఞానయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ హరి వాయు గురువుల సేవకునిగా "నహం కర్త -హరి కర్త"గా భావిస్తూ మధ్వ ఆధ్యాత్మిక లోకానికి టీజీ మధుసూదన్‌రావు విశేషమైన సేవలందిస్తున్నారనివారికి మనందరం సహాయసహకారాలను అందించాల్సిన అవసరం ఉందని రాఘవేంద్ర ప్రభు విజ్ఞప్తి చేశారు. యాతగిరి మధ్వ పంచాంగం పేరిట ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విశేష సేవ చేస్తున్నారని మద్వేష్‌ను రాఘవేంద్ర ప్రభు ప్రశంసించారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో ముగ్గుల పోటీలు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం మండలం వేదిరేశ్వరం గ్రామంలో ఐసిడిఎస్ కొత్తపేట ప్రాజెక్ట్ అధికారి గజలక్ష్మి ఆదేశాలు మేరకు సూపర్వైజర్ ఫాతిమా బిబి ఆధ్వర్యంలో వేదిరేశ్వరం అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు, కిషోర్ బాలికలతో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది. అదేవిధంగా కిషోర్ బాలికలతో యోగా చేయించడం జరిగింది. తదుపరి రంగోలి పోటీల్లో గెలిచినవారికి మొదట బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతులను పిల్లలకి సూపర్వైజర్ ఫాతిమాబిబి చేతుల మీద అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదు అంగనవాడి సెంటర్లకు టీచర్స్ మరియు ఆయాలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం రామేశ్వరం గ్రామంలో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ డిఐజి గోపినాథ్ జెట్టి, విశాఖ పట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ అడిషనల్ ఎస్పీ జి.బి.ఆర్.మధుసూదన్‌రావ్ ఆదేశాల మేరకు ఓడలరేవు కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సిఐ ఎం.వి.వి.ఎస్.ఎన్.మూర్తి మరియు ఎస్సై చిన్నబాబు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చెయ్యటం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ తేజస్వి జనరల్ మెడిసిన్; భరత్, ఎం.ఎస్. ఆర్థోపెడిక్స్; డా. సుశీల ఎంబిబిఎస్ లతోపాటు కొమరగిరిపట్నం గ్రామ ప్రెసిడెంట్ రాపాక విజయలక్ష్మి, మంతెన సురేష్ రాజు,పరసా కిరణ్, లింగం శ్రీను, గూడూరి పెదబాబు, గ్రామపెద్దలు,ప్రజలుపాల్గొని విజయ వంతం చెయ్యటం జరిగింది దీని ద్వారా ఉచితంగా మెడిసిన్ ఇచ్చి, ఉచితంగా సర్జరీలు చెయ్యటం జరుగుతుందని తెలిపారు.

## రావులపాలెం పంచాయతీ వద్ద ముగ్గుల పోటీలు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రావులపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొత్తపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో విజేతలకు ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమశ్రీ, గ్రామంలో గల పది అంగన్వాడి కేంద్రాల టీచర్లు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి మందిరంలో చోరీ



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం ప్రధాన రహదారి సమీపంలో పోలీస్ స్టేషనుకు కూత వేటు దూరంలో ఉన్న ఆంజనేయస్వామి మందిరంలో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి అందులో ఉన్న డిబ్బిని పగలగొట్టి వేలాది రూపాయల సొమ్ములను చోరీ చేశారు. ఈ విషయం గ్రామస్తులు తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది వచ్చి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌లను పరిశీలించారు. ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై పలుసార్లు తిరగడం గమనించారు. గ్రామ నడిబొడ్డులో ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో ఈ చోరీ జరగడం చర్చనీయాంశం అయింది. మండల కార్యాలయాలు చుట్టూ ఉండడం విశేషం. అయినా ఇలా జరగడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు కలుగజేసుకుని ఇలాంటివి జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్-1972 పై విస్తృత ప్రచారం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలు నివారణ, సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఫోర్స్‌మెంట్) కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు నివారణ, సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్స్, టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. డ్రగ్స్ పై నిఘ, నియంత్రణ కోసం ఈగల్ డిపార్ట్మెంట్ పనిచేయడం జరుగుతుందని దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్వాములవుదాం

**-ఏపిడి భాను ప్రకాష్**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్వాములవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీడి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట ఏపీఓ రమణ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు, మెట్లకు, సిబ్బందికి యోగాంధ్ర శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఏపీడి భాను ప్రకాష్,జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ రేణుక, యోగా గురువులు సూర్యనారాయణ మూర్తి, చంద్రమోహన్ లు పలు రకాల యోగాసనాలు వేయించి, ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపిడి భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర ఉచిత యోగా శిబిరంలో ఉద్యోగులు, గ్రామస్తులు, ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ రోజూ యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. యోగాను పూర్తిస్థాయిలో నేర్చుకుని పాటించడంతో జీవిత యోగాన్ని మార్చుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మరోసారి ఐటీడీఏ పాలకవర్గ సమావేశం వాయిదా



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఇప్పటికే అనేకసార్లు వాయిదా పడుతూ వచ్చిన రంపచోడవరం ఐటీడీఏ పాలకవర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. గతనెల 13వ తేదీన జరగాల్సిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని అధికారులు ఈనెల 3వ తేదీకి వాయిదా వేశారు. అయితే మరోసారి ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత చివరి నిమిషంలో మరోసారి ఐటీడీఏ పాలకవర్గ సమావేశం వాయిదా వేశారు. ఈ సమావేశం వాయిదా వేయడానికి స్పష్టమైన కారణం అధికారులు ప్రకటించలేదు. 2019 డిసెంబర్ మాసంలో జరిగిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం ఆ తర్వాత ఇప్పటివరకు జరగలేదు. గత ఐదు సంవత్సరాలు తర్వాత మరలా గతనెల 13వ తేదీన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సమావేశాన్ని మరలా రెండు సార్లు వాయిదా వేసినట్టు ఐటిడిఏ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆరు, ఏడు సార్లు ఐటిడిఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి తేదీలు నిర్ణయించి, కారణాంతరాల వల్ల వాయిదా వేసుకుంటూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ చైర్మన్ నుండి వచ్చిన సూచనల మేరకు మరోసారి ఐటిడిఏ పాలకవర్గ సమావేశం వాయిదా పడింది. జూన్ మూడో తేదీన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకుని, మరలా వాయిదా వేశారు. అయితే ఈనెల 3వ తేదీన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం ఎందుకు వాయిదా వేశారో కారణం ఐటీడీఏ అధికారులు ప్రకటించలేదు. ప్రస్తుతం రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల పరిధిలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం వేగంగా జరుగుతున్న దృష్ట్యా భద్రతా కారణాల వల్ల ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని మరోసారి వాయిదా వేసినట్టు సమాచారం. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సమస్యలు, అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు వ్యయం పై చర్చించవలసిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశం తరచూ వాయిదాలు వేయడంపై గిరిజన ప్రజాప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆరు, ఏడు సార్లు ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని అధికారులు వాయిదా వేశారు. ఈనెల 3వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటన సైతం రద్దు చేసినట్లు తెలుస్తోంది.

# మీ కోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 10 అర్జీలు స్వీకరణ

**-1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరణ**

**-ఆర్డీవో రాణి సుస్మిత**



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** మీ కోసంఎం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వొచ్చిన ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పిజిఆర్ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మీకో సం పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం 10 అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారులు మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వ్యక్తిగతంగా తప్పనిసరిగా హాజరయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కు కాకుండా ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు అవకాశం ఉంటుందని తెలియ చేశారు. ఆన్లైన్‌లో, ఫోన్ ద్వారా, పిజిఆర్ఎస్ నమోదైన ప్రతి అర్జీకి జవాబుదారీతనం కలిగి పరిష్కారం చూపాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం ద్వారా అర్జీ దారులు నుంచి ఫిర్యాదు యొక్క యదార్ధ స్థితిగతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ముంపు గిరిజన గ్రామాల సమస్యల పరిష్కరించాలి

**కూనవరం,మేజర్‌న్యూస్ :** కూనవరం మండలం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కర్నాటి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో మండల కార్యదర్శి బాబు బోర్రయ్య మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాలు అంటే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు: గత వరదల సందర్భంగా జిల్లా కలెక్టర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో మండలానికి సంబంధించిన అనేక ప్రత్యేక సమస్యలు వరదల సమయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధుల ద్వారా పెద్దార్కుర్ గ్రామంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య నాయకత్వం సమస్యల వినతి పత్రం అందజేయడం జరిగింది. అవి ప్రధానంగా వరదలు వస్తే పెద్దార్కుర్ గ్రామపంచాయతీ నుండి రేగులపాడు పంచాయతీ వరకు సుమారు 20 గ్రాముల వరకు కరెంటు లేక కటిక చీకటిలో సుమారు మూడు నెలల వరకు చీకట్లోనే గడపవలసిన పరిస్థితులు ఈవిషయంపై అనేకమార్లు ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా అనేక సార్లు భీమవరం నుండి %=ఒదీ% రోడ్డు మీదగా బజ్జరాయగూడం వరకు ఎత్తైన ప్రదేశంలో విద్యుత్తుల ఏర్పాటు చేసి కరెంట్ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. వరదల సమయంలో రవాణా సౌకర్యాలు సుదూర ప్రాంతాలకు నిత్యాసర సరుకులకు, మెడికల్ ఎమర్జెన్సీలు భద్రాచలం ఏరియా హాస్పిటల్ వెళ్ళుటకు అనుకూలంగా ఉంటుంది, కోతుల గుట్ట నుండి ఏడుగురాళ్లపల్లి వరకు రోడ్ మార్గ నిర్మాణం చేపట్టాలి. చిన్నార్కుర్ నుంచి బోదునూరు వరకు రోడ్డునిర్మాణం చేయాలి. ఆర్వాయిగూడెం నుండి తుమ్మల వరకు రహదారి సౌకర్యం కల్పించాలి. ఈ మూడు రహదారి నిర్మాణం చేకూర్చడం వలన కూనవరం మండలంలోని ప్రజలకు వరదల సమయంలో ఇబ్బందులు తప్పుతాయి, ఈ విషయంపై అనేక పలుమార్లు ప్రభుత్వ అధికారులు దృష్టికి సిపిఎం పార్టీ ప్రజల సమస్యలను తీసుకువెళ్లి చెప్పడం కూడా జరిగింది. ప్రభుత్వ సర్వసభ సమావేశంలో కూడా ఈ సమస్యపై అనేకమార్లు సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు చర్చించీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలపై ప్రభుత్వాలు, ప్రభుత్వ ఉన్నత అధికారులు సెవిటి వాడి చెవిలో శంఖం ఊదినాట్లు ఉంది, దున్నపోతు మీద వర్షం కురిసిన స్పందించిన తీరు ఈ ప్రభుత్వ అధికారులు ఉందని అన్నారు, ఈ సమస్యలపై అధికారులు ప్రభుత్వం స్పందించక పోయిన సిపిఎం పార్టీ పోరాటానికి ప్రజలను భాగ్యస్వామ్యం చేసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నటువంటి జిల్లా కమిటీ నాయకులు మేకల నాగేశ్వరరావు జిల్లా కమిటీ పాయం సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాస్, సత్యనారాయణ, గుండం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జిల్లా స్థాయి పిజిఆర్ఎస్‌లో 279

**-అర్జీలలో రెవెన్యూ 202, పీఆర్ 28,పోలీస్ 14**

**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలతో పాటు, మీ సేవా పోర్టల్, 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే అర్జీలను అంతే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియచేశారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో డీఆర్వోటి సీతారామ మూర్తి, ముఖ్య ప్రణాళిక అధికారి జేడిఎల్ అప్పల కొండ, ఎస్డీసీలు ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, టి.భాగ్యలక్ష్మి, డిఎల్‌డివోలు పి వీణాదేవి ఏ స్లీవా రెడ్డి, తదితరులుఅర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ప్రజలు నుంచి స్వీకరించిన అర్జీలను హేతుబద్ధత కలిగి పరిష్కారం చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పరిష్కారం అయ్యే వాటి విషయంలో నిర్లిప్తత, నిర్లక్ష్యం తగదన్నారు. పరిష్కారం అయ్యే అర్జీలు కేటగిరి వారీగా గుర్తించి నిర్ధిష్ట సమయంలో తగిన పరిష్కారం చూపాలన్నారు.

# ఏలేశ్వరం మండలం రమణయ్యపేట రేషన్‌షాప్‌లో తనీఖీలు...



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** మండలంలోని రమణయ్యపేట గ్రామంలో తూనికలలో తేడాలు ఉండడంతో లబ్ధిదారులు స్థానిక తహసిల్దార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సివిల్ సప్లై ఆఫీసర్ జి రవి షాప్ నెంబర్ 28 తనిఖీ చేశారు. లబ్ధిదారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. షాపు యజమానురాలు అల్లూరి సత్య ను వివరణ అడిగారు. పాత పద్ధతిలోనే డబ్బాతో కొలత వేసి తూకం వేయడం వల్ల స్వల్ప తేడాలు వచ్చాయని డిప్యూటీ తాసిల్దార్ కు వివరించారు. చౌక దుకాణంలో స్టాప్ ను, డెలివరీ పుస్తకాలను పరిశీలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు నివేదిక తాసిల్దార్ కు అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతానికి ఈ చౌక దుకాణంలో సరుకులు సక్రమంగా పంపిణీ చేయబడుతున్నాయన్నారు. ఈ తనిఖీల్లో జె.అన్నవరం వీఆర్వో ఎం.శ్రీనివాస్, రమణయపేట విఆర్ఓ టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఫారెస్ట్‌లో ఎన్‌హెచ్5 16 రహదారి క్లియరెన్స్ పరిశీలించిన డిఎఫ్ఓ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని ఎన్ హెచ్5 16 జాతీయ రహదారి నిర్మాణం నిమిత్తం ఫారెస్ట్ క్లియరెన్స్ డిఎఫ్ఓ రవీంద్ర దామ సోమవారం పరిశీలించారు. సూరంపాలెం, శరభవరం వరకుఅడవి ప్రాంతాల్లో జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న విలువైన కలపను పరిశీలించారు. సబ్ డిఎఫ్ఓ సుబ్బారెడ్డి, ఎఫ్ఆర్ఓ గుమ్మడి ఉషారాణి, ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

# యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలి





**- ఆరోగ్య, ఆనంద, స్వర్ణాంధ్ర సాకారమే**
**యోగాంధ్ర-2025 అంతిమ లక్ష్యం**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర-2025 కార్యక్రమ అంతి లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకై యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం అయ్యేలా ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాలలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రిసుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య, ఆనంద, స్వర్ణాంధ్ర సాకారానికై ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, యువత, ప్రజలంతా సమిష్టిగా కృషిచేయాలని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మెడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చడమే కాకుండా యోగాంధ్రప్రదేశ్ గా ప్రపంచంలో రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ ఉండాలని, అందకు తగ్గట్టుగా తగు ముందస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు

.రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమాలను నెల రోజులపాటు నిర్వహించి తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పరిరక్షించే విధంగా చైతన్య పర్చేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో పండుగ వాతావరణంలో యోగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

సుమారు 2 కోట్ల మంది ప్రజలకు యోగా శిక్షణను ఇచ్చేందుకు 1.25 లక్షల మంది శిక్షకులుగా తీర్చిదిద్దే కార్యక్రమం సాగుతుందన్నారు. యోగా కోసం 2 కోట్ల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యే విధంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంబించగాఆప్రక్రియ కొనసాగుతుం దన్నారు.ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, ఒత్తిడిని జయించడం, శాంతి, సామరస్యం లాంటి విలువలతో సంపూర్ణ మానవులుగా ఎదగడానికి యోగసాధనఒక దిక్సూచిలా సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు సత్కారం...

**-లిటిల్ స్టార్స్ ట్రస్ట్ చైర్మన్‌కు గోల్డ్ స్టార్ ప్రతిభా సేవ పురస్కారం**



**పిఠాపురం,మేజర్ న్యూస్ :** పిఠాపురం లిటిల్ స్టార్స్ ట్రస్ట్ చైర్మన్ టి. కామేశ్వరరావుకు ప్రతిభా సేవా పురస్కారం లభించింది. పిఠాపురం బొజ్జ వారి తోటలో గల లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు గుర్తించి... హైదరాబాద్ చిక్కడపల్లి, త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో జరిగిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సినీ యాక్టర్ పృధ్వీరాజ్, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ డి.యస్.పి రామదాసు తేజవత్, టివి సీరియల్ యాక్టర్ నయ్ నీషా , టివి సీరియల్ యాక్టర్ మరియు యాంకర్ సుమీత్ , మెగా హెల్పింగ్ ఫౌండేషన్ శిరిషారెడ్డి చేతులు మీదుగా లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ టి.కామేశ్వరరావుకు గోల్డ్ స్టార్ ప్రతిభా సేవా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ... ఈ అవార్డు వల్ల తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. అవార్డు అందుకున్న ట్రస్ట్ చైర్మన్ కామేశ్వరరావును పలువురు అభినందించారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి కృషి

**-పాడా ఏపీడి వసంత మాధవి**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని పాడా ఏపీడి వసంత మాధవి అధికారులను ఆదేశించారు. పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అధారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో పాడా ఏపీడీ వసంత మాధవి పాల్గొని పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 36 అర్జీలు అందాయని, ఇందులో రెవెన్యూ -4, మునిసిపాలిటీ-8,పిఆర్ -4,డీఆర్డీఏ-3, ఇతరములు -17 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు, తహసీల్దార్ గోపాల కృష్ణ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓడలరేవు ఇంజినీరింగ్ కళాశాల జాతీయ స్థాయి కేంద్ర పరిశోధన ప్రాజెక్టుకు ఎంపిక





**అల్లవరం, మేజర్ న్యూస్ :** భారత కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖకు చెందిన భారతీయ జ్ఞాన పరంపర విభాగం వారు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మక ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి పరిశోధన ప్రాజెక్టుల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియలో అనేక జాతీయ స్థాయి విద్యాసంస్థలతో పోటీ పడి, అమలాపురంలోని బోనం వెంకట చలమయ్య ఇంజినీరింగ్ కళాశాల “కోనసీమ వైభవం – సమకాలీన అన్వయం” అనే అంశంపై ఒక పరిశోధన ప్రాజెక్టును కైవసం చేసుకుంది. ఈ ప్రాజెక్టు ప్రధాన,సహ పరిశోధకులుగా డా.అయ్యగారి నాగేశ్వరరావు మరియు డా. శ్రీపాద రామకృష్ణ పర్యవేక్షణలో, విద్యార్థులు ఆరు నెలలపాటు అధ్యయనం నిర్వహించనున్నారు. కోనసీమ జీవనశైలిలో ప్రతిబింబించే మానవీయత, నైపుణ్యాలు,ధార్మికతలు ఆధునిక సమాజంలో కూడా ఎలా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయో ఈ పరిశోధనలో విశ్లేషించనున్నారు. ఈ అధ్యయన ఫలితాలను భారత జ్ఞాన పరంపర విభాగం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించనున్నారు. ఎన్నో వందల ప్రాజెక్టుల ప్రతిపాదనలలో 16వ స్థానంలో ఎంపిక కావడం కళాశాలకి గర్వకారణమని పేర్కొంటూ కళాశాల అధినేత బోనం కనకయ్య, ఛైర్మన్ బోనం కృష్ణ సతీష్, కళాశాల మేనేజిమెంటు సభ్యురాలు డా. బోనం కనక దుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ఎ.ప్రవీణ్,కార్యనిర్వహణాధికారి ఎ.వై.ఆర్.వి.ప్రసాద్, వివిధ విభాగధిపతులుతదితరులువారిని అభినందించారు.

# ప్రతి గ్రామము టీబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి




**-అజ్జరంలో 100 డేస్ టీబీ క్యాంపైనింగ్ ప్రారంభం**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** అజ్జరం గ్రామంలో జూన్ 2వ తేదీ సోమవారం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 100 డేస్ టీబి క్యాంపైనింగ్ కార్యక్రమం ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరుసహకరించాలని ఆయన కోరారు. అనంతరం టీబీ ట్రీట్మెంట్ పొందుతున్న వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్స్ అందజేశారు . పెరవలి ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఇ.తేజశ్రీ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు రాత్రిపూట జ్వరం, బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తక్షణమే గ్రామంలో వైద్య సిబ్బందిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలుచేయించు కోవాల్సిందిగా తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగాఅందిస్తున్నామని తెలియజేశారు. టిబి సూపర్వైజర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ఈ క్యాంపును నిర్వహించినట్లు తెలిపారు 150 మందికి టిబి స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాము అని తెలియజేశారు,ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు ప్రైవేట్ ఆస్పత్రిలో క్షయ వ్యాధి నివారణ మందులు వాడుతున్న వ్యాధిగ్రస్తులకు నెలకు డిబిటి ద్వారా 1000/- మందులు వాడుతున్నంత కాలం ప్రభుత్వము అందజేస్తుంది అని తెలిపారు..టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించ డానికి దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు..ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ రాజేష్, సిహెచ్ఓ శివ 104 సిబ్బంది మనోజ్, మరియు ఆశ కార్యకర్తలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**“ ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం”లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**-1100 కాల్ సెంటర్ నెంబర్ కుఫిర్యాదులు అర్జీలు తెలపండి -ఆర్డీవో కృష్ణ నాయక్**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన “పిజిఆర్ఎస్ – మీ కోసం” వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “పిజి ఆర్ ఎస్-మీకోసం” ద్వారా ప్రజల నుంచి 7అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు.ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయంచేయాలనిఅధికారులకు సూచించారు.